క్లుప్తంగా

నేలకొరిగిన పంట పరిశీలన



పిప్రిలో పంటను పరిశీలిస్తున్న ఏవో గణేశ్

లోకేశ్వరం: మండలంలోని పిప్రి, నగర్ గ్రామాల్లో ఈదురుగాలులకు నేలకొరిగిన మొక్కజొన్న పంటలను బుధవారం ఏవో గణేశ్ పరిశీలించారు. దెబ్బ తిన్న పంటలను సర్వే చేయించి పూర్తి స్థాయి ని వేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఏవో పేర్కొన్నారు. వారి వెంట అనిల్ తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖానాపూర్: సీపీఐఎంఎల్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేసి అమరుడైన రవన్న అలియాస్ రాయల చంద్రబోస్ ఏడో వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నంది రామయ్య కోరారు. బుధవారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో వర్ధంతి సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జక్కుల రాజన్న, కుంచపు ఎల్లయ్య, సుదర్శన్, శంకర్, రాజన్న, శ్రీనివాస్, రవి, లచ్చన్న, వినోద్, రాజేశ్, బలరాం తదితరులున్నారు.

గోశాలకు విరాళం

కుంటాల: మండలంలోని ఓలా అన్నపూర్ణ గోశాలకు టీజీబీ జిల్లా అడిటర్ పరికిపల్ల గంగారాం తన కూతురు డాక్టర్ సృజన స్మారకార్థం రూ.ఐదు వేల చెక్కును నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కట్టరవి, గోశాల నిర్వాహకులు సాదు ప్రభాకర్, బిందాస్, టీజీబీ మేనేజర్ సంతోశ్, సిబ్బంది వికాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా హోలీ పండుగ



చామన్‌పెల్లిలో హోలీ ఆడుతున్న యువకులు

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్, కనకాపూర్, రాచాపూర్, చామన్‌పెల్లి, చింతల్‌చాంద, పీచర గ్రామాల్లో బుధవారం హోలీ పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు చల్లుకుంటూ సందడి చేశారు.

వాలీబాల్ కిట్ అందజేత

ఖానాపూర్: పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వాలీబాల్ కిట్‌ను బీజేపీ నాయకులు, పెంబి జెడ్పీటీసీ బుక్య జానుబాయి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ముక్క రాజేశ్వర్, పలువురు సిబ్బంది ఉన్నారు.

కుర్చీలు అందజేత



కుర్చీలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ బాగులవాడ ఉన్నత పాఠశాలలో 1992–93లో పదో తరగతి చదివిన విద్యార్థులు బుధవారం బుధవార్‌పేట్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు రూ.10 వేల విలువైన కుర్చీలు అందజేశారు. కుర్చీలను పాఠశాల ప్రబంధకారికి అందజేశారు. కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి కట్టా నాగాచారి, పాఠశాల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు మదిరే లింగన్న, పూర్వ విద్యార్థులు సాగర్ వర్మ, పెంటు ప్రసాద్, పెంట అశోక్, తోట, ప్రవీణ్‌కుమార్, అర్జున్‌రెడ్డి, జంగిటి శ్రీనివాస్ నరేజ్ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కుంటాల: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సమస్త జుట్టు పరివార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జారాంయాదవ్, సింగిల్‌విండో చైర్మన్ గజ్జారాం, జుట్టు లక్ష్మణ్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు జుట్టు గజేందర్, నాయకులు మహేందర్, దేవేందర్, సుధాకర్, పండరి, వెంకటేశ్, గ ణపతి, చరణ్ పాల్గొన్నారు.



భైంసారూరల్: దేగాంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో వేడుకలు



మామడ: న్యూసాంగ్వీలో సర్పంచ్ సుజాత, మహిళలు



కుభీర్: గోడాపూర్‌లో బహుమతి అందిస్తున్న రిలయన్స్ ప్రతినిధులు

వనితా.. నీకు వందనం

- ఘనంగా మహిళా దినోత్సవం



కడెంలో వీఆర్‌ఏను సన్మానిస్తున్న అధికారులు



సారంగాపూర్: అడెల్లిలో ఎఫ్‌బీటీకు సన్మానం



తానూరు వాగ్దేవి పాఠశాలలో ఉపాధ్యాయులు..



కుంటాల మండలం పెంచికల్‌పాడ్‌లో ..



ముధోల్ శిశుమందిర్ పాఠశాలలో..



నర్సాపూర్(జి) వివేకానంద పాఠశాలలో..



నిర్మల్ బచ్‌పన్ స్కూల్‌లో..

నిర్మల్‌చైన్‌గేట్: మహిళలు కార్యసాధకులని డీసీహెచ్‌ఎస్ దేవేందర్ రెడ్డి అన్నారు. నిర్మల్‌లోని జిల్లా ఆసుపత్రిలో ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా వైద్యులు, హెడ్‌నర్సులు, స్టాఫ్‌నర్సులు మహిళా సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్‌ఎంవో వేణుగోపాలకృష్ణ, ఆఫీసు సూపరింటెండెంట్ రఘునాథ్, ఆసుపత్రి కోఆర్డినేటర్ డాక్టర్ అమీనా, నర్సింగ్ సూపరింటెండెంట్ భారతి, హెడ్‌నర్సు శోభ, స్టాఫ్‌నర్సులు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మామడ: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. న్యూసాంగ్వి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం పలువురికి సన్మానం చేశారు.

తానూరు: మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు అరవింద్‌రెడ్డి, అవినాష్, తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని దేగాం, లింగా గ్రామాల్లో మహిళా దినోత్సవం నిర్వహించారు. హిందూవాహిని సభ్యురాలు దివ్య, లింగా సర్పంచ్ గణేశ్, ఉపసర్పంచ్ శంకర్, కార్యదర్శి శ్రీలత, దేగాం బతుకమ్మ ఫ్రెండ్స్‌క్లబ్ సభ్యులు సుష్మ, సరిత, లలిత, కల్పన తదితరులు ఉన్నారు.

సారంగపూర్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని బీరవెల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, టీయూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం అడెల్లి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో వంజరి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మెల ఎఫ్‌బీట రాజసింధును శాలువాతో సత్కరించారు. బీరవెల్లి సర్పంచ్ రవీందర్, టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీమనోహర్, వంజరి సంఘం నాయకులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ, రాచాపూర్ ఎంజేపీ పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంజేపీ పాఠశాలలోని మహిళా సిబ్బందిని సన్మానించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేశారు. వైద్యుడు శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

కుంటాల: మండలంలోని ఓలా, పెంచికల్‌పాడ్, కల్లూర్ గ్రామాల్లో మహిళా దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్‌లు కనీస్ ఫాతిమా, భోజాబాయి, పద్మబాయి, మహిళలు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బచ్‌పన్ స్కూల్‌లో ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అయ్యన్నగారి రచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేస్తున్న సిబ్బంది

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని సాగర్ కాలనీ వృద్ధాశ్రమంలో బుధవారం ప్రియదర్శినగర్ బహుబలి అపార్‌మెంట్‌కు చెందిన మహిళలు పండ్లు, కేకులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ పద్మనాయక వెల్మ సంఘం భవన్‌లో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం నిర్వహించారు. పట్టణంలోని గాయత్రి టౌన్‌షిప్ కాలనీలో మహిళలు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో..

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మహిళా న్యాయవాదులను సన్మానించారు. న్యాయవాదులు అరుణ(ఏపీపీ), సుధారెడ్డి, కవితరెడ్డి, నిర్మల, నివేదిత, అర్చన, మాధవి, ఉమ, శ్వేత, రమణరావు, గంగాధర్, ఎస్.నరేందర్, వి.మహేందర్, రమణ, వి.మధుకర్, రాజు, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని శిశుమందిర్ పాఠశాలలో ఉపాధ్యాయులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కుభీర్: మండలంలోని గోడాపూర్‌లో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. సంస్థ ప్రతినిధులు జి.సాయినాథ్, మానస, రమేశ్, మండల కోఆప్షన్ సభ్యుడు దత్తహరి ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాయిమాధురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడెం: తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఏ పద్మను ఇన్‌చార్జి తహసీల్దార్ చిన్నయ్య శాలువాతో సన్మానించారు. మండల కేంద్రంలోని ఏడీసీసీ బ్యాంక్ ఉద్యోగి శైలజను బీజేపీ నాయకులు గంగాధర్, రాజేందర్‌నాయక్ సన్మానించారు. ఆలాగే నచ్చన్ ఎల్లాపూర్‌లో ట్రెయినీ కలెక్టర్లకు ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిషన్‌నాయక్ మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

భైంసాటౌన్: పట్టణంలోని కిసాన్‌గల్లి శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల, పిప్రి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మహిళా వైద్యులను సత్కరించారు. పట్టణానికి చెందిన వైద్యులు దీప, సుమల, పద్మావతి, శ్యామల, ఊర్మిళను సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు భోజన్న, ప్రబంధకారిణి సభ్యులు నాగేశ్, పిప్రి హెచ్‌ఎం శ్రీనివాస్ ఉన్నారు.



లక్ష్మణచాంద పీహెచ్‌సీలో కేక్ కట్ చేస్తూ..



నిర్మల్‌లో మహిళా న్యాయవాదులకు సన్మానం



భైంసాలో వైద్యులకు సన్మానం

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	15
వంకాయ	50
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	70
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

– నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : సార్

నారాయణ: బలగం

మహాలక్ష్మీ ఆలయంలో పూజలు



ఆలయానికి బోనాలతో వెళ్తున్న భక్తులు

తానూరు: మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో బుధవారం మహాలక్ష్మీ ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బోనాలతో వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవతామూర్తులకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయం వద్ద సందడి నెలకొంది.

నేడు చెక్కులు పంపిణీ

లోకేశ్వరం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పంపిణీ చేస్తారని తహసీల్దార్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ గ్రామాల లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవాలని కోరారు.

నిర్మించారు.. వదిలేశారు

- లోకేశ్వరం మండలంలో నిరుపయోగంగా ధోబీఘాట్లు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న రజకులు
- మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని వేడుకోలు



వట్టోలిలో నిరుపయోగంగా ధోబీఘాట్



గొడిసెరాలో నిరుపయోగంగా ధోబీఘాట్

లోకేశ్వరం: మండలంలోని ఆయా గ్రామాల్లో రజకుల కోసం నిర్మించిన ధోబీఘాట్లు చాలా చోట్ల నిరుపయోగంగా మారాయి. పదేళ్ల కిందట చెరువులు, కుంటలు ఎండిపోవడంతో రజకులు బట్టలు ఉతికేందుకు ఇబ్బంది పడ్డారు. వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో 55 ధోబీఘాట్లు నిర్మించింది. ఒక్కో ధోబీఘాట్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.లక్షకు పైగా వెచ్చించింది. అందులో ప్రస్తుతం 15 మాత్రమే పని చేస్తున్నాయి. కొన్ని ధోబీఘాట్ల వద్ద నీటి సౌకర్యం లేకపోగా.. మరికొన్ని గ్రామాల్లో ధోబీఘాట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి.

బామ్నికే, ధర్మోరా, పంచగుడి, గొడిసెరా, వట్టోలి, కిష్టాపూర్ తదితర గ్రామాల్లో నిర్మించిన ధోబీఘాట్ల వద్ద సౌకర్యాలు కల్పించకపోవడంతో వృథాగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో వినియోగంలోకి రాకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి.

ఆయా గ్రామాల్లో..

బామ్నికేలో ఊరు చివరన నిర్మించిన ధోబీఘాట్‌ను వినియోగంలోకి తీసుకురాలేదు. గొడిసెరాలో జంగిడిమంద వద్ద నిర్మించిన ధోబీఘాట్ కొద్ది రోజులకే పగుళ్లు తేలి పనికిరాకుండా పోయింది. వట్టోలి, అర్లి, గొడిసెరా, కిష్టాపూర్ తదితర గ్రామాల్లో పదేళ్ల కిందట ఒక్కో ధోబీఘాట్‌ను రూ.లక్షతో నిర్మించారు. కిష్టాపూర్ ధోబీఘాట్ వద్ద బోర్‌మోటార్ పాడవడంతో నిరుపయోగంగా మారింది. వట్టోలిలో నీరు లేక ధోబీఘాట్ నిరుపయోగంగా ఉండడంతో కిలోమీటరు దూరం వెళ్లి బట్టలు ఉతుకుతున్నామని రజకులు వాపోతున్నారు. బామ్నికే, గొడిసెరా గ్రామాల్లో రజకులు పక్కనున్న వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి బట్టలు ఉతుకుతున్నారు.

పట్టించుకునే వారేరీ?

రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ధోబీఘాట్లు పనికి రాకుండా పోయినా పట్టించుకునేవారు కరువయ్యారు. పలు గ్రామాల్లో చెరువుల సమీపంలో నిర్మించిన ధోబీఘాట్ల వద్ద నీటి సౌకర్యం లేకపోవడం, కొన్ని చోట్ల చెరువులకు దూరంగా నిర్మించడంతో నిరుపయోగంగా మారాయి.

ధోబీఘాట్లు నిర్మించిన చోటే బోర్లు వేసి కరెంటు బిల్లు ప్రభుత్వమే చెల్లించాలని.. వేడుకున్నప్పటికీ అధికారులు, పాలకులు పట్టించుకోలేదని రజకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ధోబీఘాట్ల వద్ద నీటి సౌకర్యం కల్పించడంతోపాటు పగుళ్లు తేలిన వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని ఆయా గ్రామాల్లోని రజకులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం

మండలంలోని ఆయా గ్రామాల్లో ధోబీఘాట్లకు మరమ్మతులు చేపట్టాలని ఉన్నతాధికారులకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి నిధులు రాగానే వాటికి మరమ్మతులు చేపడుతాం.

– రఘువంశీ, పీఆర్ ఏఈ, లోకేశ్వరం

మురికి నీటిలోనే..



ధోబీఘాట్ నిర్మించినా నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా మారింది. దీంతో గోదావరి పరివాహక ప్రాంతంలోని మురికి నీటిలో బట్టలు ఉతుకుతున్నాం. అధికారులు నీటి సౌకర్యం కల్పించి ధోబీఘాట్లను ఉపయోగంలోకి తేవాలి.

– చిన్నయ్య, రజకుడు, రాయపూర్‌కాండ్లీ

మరమ్మతులు చేపట్టాలి



మా గ్రామంలో ధోబీఘాట్ ఉన్నా.. నీరు సరఫరా చేసే మోటార్ పనిచేయడం లేదు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లి బట్టలు ఉతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. మోటార్‌కు మరమ్మతులు చేపట్టాలి.

– నవీన్, రజకుడు, లోకేశ్వరం

నీరు నిలువడం లేదు



ధోబీఘాట్ పగుళ్లు తేలడంతో అందులో నీరు నిల్వడం లేదు. దీంతో ఇబ్బంది పడుతూ ధర్మోరా చెరువుకు వెళ్లి బట్టలు ఉతుకుతున్నాం. అధికారులు వెంటనే ధోబీఘాట్లకు మరమ్మతులు చేయించాలి.

– సాయన్న, రజకుడు, రాయపూర్‌కాండ్లీ

అలరించిన వార్షికోత్సవం



కుభీర్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కుభీర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ పి.సునీల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని ఉన్నత చదువులు చదవాలన్నారు. పరీక్షలు చక్కగా రాసి తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు హన్మంత్‌రావ్, శేఖర్, విజయ్, సంపత్, రమేశ్, నరేందర్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

తానూరులో..

తానూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సమయం వృథా చేయకుండా వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు నరేశ్, లక్ష్మణ్, రాజేందర్, సాయినాథ్, నగేశ్, సాయిప్రసాద్, దినాజీ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



తానూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..